నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 సోమవారం 19 జూన్ 2023



ఆపదలో ఉన్న జర్నలిస్టులకు అండగా ఉంటా

నవతెలంగాణ -మిడ్జిల్

ఆపదలో ఉన్న జర్నలిస్టులందరికీ అండగా ఉంటానని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన మిడ్జిల్ నవ తెలంగాణ రిపోర్టర్ రాజేష్ కుమార్ గత నెల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి. రాజేష్ కుమార్‌ను పరామర్శించారు.దవాఖాన ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందుకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ పరామర్శించి ఆరోగ్యం పట్ల జాగ్రత్త ఉండాలని సూచించారు. ఆయన వెంబడి మిడ్జిల్ వార్డు మెంబర్ పర్వతాలు , అనిరుద్‌రెడ్డి సోషల్ మీడియా జడ్చర్ల నియోజకవర్గం సభ్యులు బాలు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పట్టణంలోని 16వ వార్డు బోయపల్లిలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఉదయం నిర్వహిస్తున్నట్లు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ హాక్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ముఖ్యంగా , జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ ,ఎస్సీ ఎస్టీ బీసీ మహిళ మైనార్టీ, సేవాదళ్ కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రుణమాఫీ ఏదీ ?

లక్ష రూపాయల మాఫీ 25 వేలకే పరిమితం

- మిత్తికి చాలని సహాయం
- మాఫీ కోసం ఎదురు చూస్తే రెండింతలైన అప్పు
- కష్టాల్లో రైతులు

గిట్టుబాటు గాని సాగుతో అప్పుల్లో కూరుకుపోయిన రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. ప్రైవేటు అప్పుల నుంచి ఉప శమనం లభిస్తుందని రైతులు ఆశపడ్డారు. 2014లో జరిగిన ఎన్నికల్లో మాఫీ ప్రకటించి నాలుగు సంవత్సరాలు కాలయాపన చేశారు. లక్ష రూపాయల రుణానికి మాఫీ వస్తుందని ఆశపడిన రైతులు బ్యాంకులకు కిస్తులు చెల్లించడం మానేశారు. దశలవారీగా రుణమాఫీ అంటూ మెలిక పెట్టడంతో ఐదేళ్లకు లక్ష రూపాయలు మాఫీ చేసినప్పటికీ మితికే సరిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

2018లో మరోసారి మాఫీ ప్రకటించారు. నాలుగేళ్ల పూర్తి అయిన రుణమాఫీ కేవలం 25 వల వరకు పరిమితమైంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లైవలక్ష రూపాయలు మాఫీ చేస్తానమి మ్యానిఫెస్టోలో వెల్లడి.ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల్లో గెలవగానే హామీలను గాలికి వదిలేయడం పాలకులకు పరిపాటిగా మారింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఒకే దఫా కాకుండా దశలవారీగా రుణమాఫీ చేయడంతో లక్ష రూపాయల అసలుకు నాలుగేళ్లలో మరో లక్ష మితి అయింది. బ్యాంకుల విషయంలో రైతులు డిఫాల్ట్ గ మారారు. దీంతో రైతులపై నమ్మకం కోల్పోయి రుణాలు సక్రమంగా ఇవ్వడం మానేశారు. 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి రుణమాఫీని ప్రకటించింది. లక్ష వరకు రైతు రుణాలను మాఫీ చేస్తామని దశలవారీగా అమలు చేస్తామని తెలిపింది. చెప్పిన వివరాల ప్రకారం నాలుగేళ్లలో రుణమాఫీ పూర్తి కావాల్సి ఉంది. రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన ఇప్పటివరకు 25 వేల లోపు అప్పుల వారికే రుణమాఫీ జరిగింది. లక్ష రుణమాఫీ సకాలంలో జరగకపోవడంతో మిత్తి రెట్టింపు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 4 లక్షల మంది రైతులు రెండు కోట్ల వరకు అప్పులు ఉన్నారు.ఇక రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి దాదాపు నాలుగేళ్లు గడిచింది. అయినా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న తెలంగాణలో ఇప్పట్లో రుణమాఫీ నిధులు విడుదల చేయడం కష్టంగా మారింది. కేంద్రం సహకరించకపోతే రుణమాఫీకి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు విశ్లేషకులు.





పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

దశలవారీగా రుణమాఫీ చేస్తామారడం రైతులను వంచన చేయడమే. 2014లో చేసిన రుణమాఫీ దశలవారీగా చేయడం వలన అసలు కంటే మిత్తి ఎక్కువైంది. 2018లో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు 25 వేల లోపు రుణాలు ఉన్న వారికి మాత్రమే మాఫీ చేశారు. మిగతా వారికి రుణమాఫీ చేయలేదు. పంట రుణాలు ఇవ్వకపోవడం వల్ల రైతులు ప్రైవేటు అప్పులు చేస్తూ వ్యవసాయం సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రుణమాఫీ ప్రకటించాలని కోరుతున్నాం.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో వాగ్దేవి సత్తా



నవతెలంగాణ - మహబూబ్ నగర్

ఆదివారం విడుదలైన విడుదలైన జేఈఈ అడ్వాన్స్ డ్ ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అడ్వాన్సుడ్ నకు అర్హత సాధించి అడ్వాన్సుడ్‌లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి నేడు జాతీయస్థాయిలో దీపక్ 1516 ఆల్ ఇండియా ర్యాంక్ ,సాత్విక్ 3219 ఆల్ ఇండియా ర్యాంక్ కౌశిక 4726 ఆల్ ఇండియా, ర్యాంక్ సాధించి మహబూబ్ నగర్ జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో చాటుతూ నేడు దేశంలోని 23 ఐఐటి కళాశాలలో ముగ్గురు విద్యార్థులు ఐఐటి సీట్లు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని కళాశాల యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, కోట్ల శివకుమార్, నాగేందర్ అధ్యాపకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫలితాలు ఏవైనా "రిషి"దే అగ్రస్థానం...

- ఐఐటి లో మరోసారి సత్తా చాటిన రిషి ఆణిముత్యాలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఫలితాలు ఏవైనా రిషిదే అగ్రస్థానం అని రిసీ జూనియర్ కళాశాల ఐఐటి మెడికల్ అకాడమీ అడ్వైజర్ చంద్రకళ వెంకట్ అన్నారు. ఆదివారం ప్రకటించిన ఐఐటి అడ్వాన్స్ పరీక్షల్లో రిషి కాలేజ్ విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో ర్యాంకులు సాధించి తమకు తామే సాటి అని మరోసారి నిరూపించారు. బాలవర్ధన్ అనే విద్యార్థి ఆల్ ఇండియా 37వ ర్యాంకు సాధించి పాలమూరు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. అలాగే కౌశిక్ యాదవ్ 2278వ ర్యాంకును, వరప్రసాద్ రెడ్డి2522వ ర్యాంకును, జి మహేష్ 3653 వ ర్యాంక్ ని, శ్రీనివాస్ 4376వ ర్యాంకుని మరియు రాఘవ ప్రియా 7862 వ ర్యాంకుని సాధించి కళాశాల పేరుతోపాటు జిల్లా పేరును జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేటట్లు చేశారని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. వీరితోపాటు మరో 18 మంది విద్యార్థులకు ఎన్ఐటి మరియు ఐఐటి లో స్థానము సంపాదించుకున్నారని తెలిపారు. అలాగే ఎంసెట్ లో ఎంపీసీ విభాగంలో 1155, మరియు 1314 ర్యాంకులే కాకుండా మరెన్నో ఉత్తమమైన ర్యాంకులు సాధించి కళాశాల విద్యార్థులు మందంజలో ఉన్నారని తెలిపారు.ఫలితాలు ఏమైనా రిషి దే అగ్రస్థానమని సగర్వంగా చెబుతున్నారు. హైదరాబాద్ కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా మంచి ఫలితాలతో పాటు మంచి ర్యాంకులు సాధిస్తూ జిల్లాలో ఒక ఉన్నతమైన స్థానాన్ని సుస్థిరం చేసుకుని మాకు మేమే సాటి అని నిరూపిస్తున్నారు. అటు తల్లిదండ్రుల ఆశలను, ఇటు విద్యార్థుల ఆశయాలను నెరవేర్చడంలో రిషి కళాశాల కృషి చేస్తున్నదని కళాశాల ముఖ్య సలహాదారు వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

బోయాలను ఎస్టీలలో చేర్చాలి



జడ్చర్ల : కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి సేవ సంఘం జిల్లా ఉపధ్యక్షులు మండ్ల స్వామి నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం జడ్చర్ల అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన వాల్మీకి బోయల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తమరు ఇప్పటికైనా మా వాల్మీకి బోయాలను ఎస్టి లో చేర్చితే తెలంగాణ లో మా వాల్మీకులము కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే ఉంటామని లేదంటే వచ్చే ఎన్నికలలో మేమే స్వయం గా ఎలక్షన్స్ లో పోటీ చేసి మా గుర్తింపు సాధించుకుంటామన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల మండల అధ్యక్షులు సత్యనారాయణ, రాజాపూర్ మండల అధ్యక్షులు నర్సిహులు, బాలానగర్ మండల అధ్యక్షులు వెంకటయ్య, మిడ్జిల్ మండల అధ్యక్షులు జంగయ్య, అయ్యన్న, వెంకటేష్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకులపై పండుగ సాయన్న స్ఫూర్తితో పోరాటం

నవతెలంగాణ -మహబూబ్ నగర్



ప్రభుత్వ పాలకులపై ప్రజలకు అండగా నిలబడి పోరాడిన పండుగ సాయన్న స్ఫూర్తితో ఉద్యమం చేపడుతామని పండుగ సాయన్న సేవా సమితి నాయకులు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సంజీవ్ ముదిరాజ్ నివాసంలో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ముదిరాజు నాయకులందరూ హాజరైనారు. జులై 23వ తేదీ పండుగ సాయన్న పుట్టినరోజు సందర్భంగా పద్మావతి కాలనీలో విగ్రహవిష్కరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పండుగ సాయన్న వీర గాథలపై పాటలు, గాథలు సినిమాల బుర్రకథలు రూపంలో ప్రజలు నేటికీ పండుగ సాయన్న గుర్తు చేసుకుంటారని తెలిపారు.స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ విగ్రహావిష్కారానికి సహకరించి ముందు నిలబడాలని తెలిపారు మున్సిపల్ కార్యాలయంలో పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న నేటికీ అనుమతి రావడం లేదన్నారు. వెంటనే పర్మిషన్ ఇవ్వాలని లేని ఎడల 1000 మందితో ర్యాలీ నిర్వహించి ముదిరాజు అగ్ర నాయకులైన ఈటెల రాజేందర్ టిఆర్ఎస్ ఎమ్మెల్సీ ప్రకాష్ జ్ఞానేశ్వర్ ముదిరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహావిష్కరణ చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో మెట్టు గాడి ప్రభాకర్, చంద్రశేఖర్, కృష్ణ ,కాంగ్రెస్ పార్టీపీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ బాలానగర్



బాలానగర్ జడ్పీటీసీ జిల్లా పరిషత్ గౌరవ అధ్యక్షురాలు జరుకుల కళ్యాణి రాష్ట్ర గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకలను మెదక్ జిల్లా నవదుర్గ మాత ఆలయంలో ఆదివారం నిర్వహించారు. నాకు జన్మదిన వేడుకలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఫోను అప్పగింత



నవతెలంగాణ - బాలానగర్

ఇటీవల బాలానగర్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే సంతలో ఫోన్ పోగొట్టుకున్నారు. పశ్చిమ బెంగాల్ కు చెందిన ఒక వ్యక్తికి దొరకడు. ఆ వ్యక్తి నుండి ఫోన్ రికవరీ చేసి బాధితునికి ఆదివారం అందజేసినట్లు బాలానగర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

నవతెలంగాణ- జడ్చర్ల



ప్రజల సహకారంతోనే వార్డులో పలు అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నట్లు 10వ వార్డు కౌన్సిలర్ రాజు అన్నారు. ఆదివారం వార్డులో 11 మీటర్ల పోల్స్ హెవీ లైన్ పనులు చేపట్టారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 6లక్షల రూపాయలు డిడి చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రజల సహారంతోనే వార్డులో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు.

19న 'బూట్ క్యాంప్ ఆన్ డ్రోన్ టెక్నాలజీ" వర్క్ షాప్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో "బూట్ క్యాంప్ ఆన్ డ్రోన్ టెక్నాలజీ" వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ కె ఎస్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్ ఈ నెల 19వ తేది నుంచి 23వ తేది వరకు జరుగుతుందని పెర్కొన్నారు. తేది 19-06-2023 నాడు ఉదయం 10 30 గంటలకు ఈ బూట్ క్యాంపలో జిల్లా కలెక్టర్ రవినాయక్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ బూట్ క్యాంపు లో 120 మంది బీ.టెక్ విద్యార్థులు పాల్గొంటున్నారని గుర్తుచేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



బాలానగర్ : బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన సుమారు 60 మంది కాంగ్రెస్, బీజేపీ యువ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఆవుల నరేందర్ హౌలా నరసింహులు ఒకటో వార్డ్ మెంబర్ శేఖర్ సమక్షంలో ఆదివారం ఉదయం జడ్చర్ల సమీపంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి యువకులు మహిళలు పెద్దలు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో ఏనాడు జరగని పనులు తెలంగాణ ప్రభుత్వంలో జరిగాయని శతాబ్ది ఉత్సవాలలో రైతులు ప్రజలు అధికారులు ఎంతోమంది తెలంగాణ పార్టీలో చేరుతున్నారన్నారు.

సర్పంచులకు ఎమ్మెల్యే ప్రశంస పత్రాలందజేత

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని ఇద్దరు ఉత్తమ సర్పంచులకు ప్రశంస పత్రాలు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం జడ్చర్ల మండలం నాగసాల దగ్గర జరిగిన సమావేశంలో, బాలానగర్ మండల పరిధిలోని పెద్దయి పల్లి మెడికల్ శంకర్, చెన్నంగులగడ్డ రవి నాయక్. గ్రామ పంచాయతి లలో, మిషన్ భగీరథ మరియు గ్రామ పంచాయతి బోర్ల ద్వారా అత్యుత్తమంగా అనునిత్యం నీరు అందిస్తున్నందుకు గాను, సర్పంచ్ శంకర్, రవి నాయక్ గార్లకు మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి ప్రశంస పత్రం, షీల్డ బహుకరించారు. ఈ కార్యక్రమంలో జీసీసీచైర్మన్ వాల్యా నాయక్, డీసీఎంఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, రాజపుర్ జెడ్పిటిసి మోహన్ నాయక్, జిల్లా పరిషత్ వాయిస్ చైర్మెన్, సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రనీల్ చందర్, బాలానగర్ మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు తిరుపతి నాయక్, అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికి శుద్ధమైన నీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ: మంత్రి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వంద శాతం ఇంటింటికి మంచినీరు ఇస్తున్న రాష్ట్రం, 80 శాతం రక్షిత మంచి నీటిని సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం మన్యంకొండలో మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహించిన "మంచినీళ్ల పండగ "కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గతంలో తాగునీటి కోసం మహిళలు కిలోమీటర్ల దూరం నడిచి బిందె మీద బిందె పెట్టుకుని తెచ్చు కున్న పరిస్థితులు ఉండేవని.. ఇప్పుడు ఆ సమస్య లన్నింటికి చరమగీతం పాడామని తెలిపారు. కష్టకాలంలో అప్పుడు నీటిని ఏ విధంగా వినియోగించుకున్నామో గుర్తెరిగి ఇప్పుడు కూడా జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి గుర్తుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను చేసుకుంటున్నామని, ముఖ్యంగా ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చిఇంటింటికి తాగునీరు అందించే మిషన్ భగీరథ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ప్రవేశపెట్టారని, ఇది ఏ రాష్ట్రంలో లేదని, ఇది దేశం యావత్తు ప్రశంసిస్తున్న పథకమని అన్నారు. అన్ని నీటి శుద్ధి కేంద్రాల వద్ద రాష్ట్రవ్యాప్తంగా మంచినీళ్ల పండగ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, ఎంపిపి సుధా, రాఘవేందర్ గౌడ్, జడ్పిటిసి వెంకటేశ్వరమ్మ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనిత పాండురంగారెడ్డి, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అల్లావుద్దీన్, రైతుబంధు సమితి మండలం కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, ఓబులాయపల్లి సర్పంచ్ చంద్రకళ వెంకటస్వామి, కోటకదిర సర్పంచ్ రమ్య, సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, మాచన్ పల్లి సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మిషన్ భగీరథ సి.ఈ చెన్నారెడ్డి ,ఎస్.ఈ శ్రీనివాస్, ఈఈ లు వెంకటరెడ్డి, పుల్లారెడ్డి ,తహసీల్దార్ పాండు ఇతర అధికారులు, డిపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఈ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : 2014 కు ముందు జడ్చర్ల పట్టణ ,గ్రామాల్లో ప్రజలు తాగునీటికి చాలా తిప్పలు పడ్డారని, నీళ్ల ట్యాంకర్ల వద్ద ఆడబిడ్డలు కొట్లాడుకునే పరిస్థితి ఉండేదని , ఇప్పుడు ఆ దుస్థితి పోయిందని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని పందిరిగుట్ట వద్ద నిర్వహించిన నీళ్ల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో మిషన్ భగీరథ పథకం ద్వారా నేడు ప్రతి ఇంటికి తాగునీళ్లు అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి పంచాయతీకి మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మించి తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. అంతకుముందు నిమ్మబావిగడ్డ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా 3యం ఎల్ డి పైప్ లైన్ గేట్ వాల్ తిప్పి ప్రారంభించారు. దీని వల్ల ప్రతిరోజు పట్టణానికి సరఫరా అయ్యే 7 ఎమ్ ఎల్డి నీటికి అదనంగా 3ఎమ్ ఎల్డి నీరు సరఫరా కానున్నదని తెలిపారు. అనంతరం మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దొరిపల్లి లక్ష్మీరవిందర్, వైస్ చైర్మన్ పాలది సారిక రామ్మోహన్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఇండ్లు,ఇండ్లస్థలాలు ఇవ్వకుంటే ప్రజాపోరాటాలు ఉధృతం చేస్తాం : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి





పేదలకు ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వకుంటే ప్రజాపోరాటలు ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. ఆదివారం ఆ పార్టీజిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు సందర్భంగా పార్టీ నిర్మాణం క్లాసును బోధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోపేదలకు ఇంట్లో ఇళ్ల స్థలాలు అర్హులైన వారందరికీ అందలేదని తక్షణమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలో నిర్మాణం అయిన ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు ఫారెస్ట్ పట్టాలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కొత్త పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించకుంటే జులై 3 న చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం మోటూరి హన్మంత రావు వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయ కులు కిల్లే గోపాల్ ,జిల్లా కార్యదర్శి వర్గాసభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, వి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ పి జగన్, దీప్లా నాయక్ ,రాజ్‌కుమార్, లక్ష్మయ్య,రాములు, హనుమంతు, కమ్మరి ప్రశాంత్, సత్తయ్య ,అనురాధ ,విష్ణు ,పరశురాంలు పాల్గొన్నారు.

మనువాద విద్యా విధానాన్ని పుస్తకాలలో చేర్చడం అన్యాయం : ప్రొఫెసర్ హరగోపాల్

మహబూబ్ నగర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శాస్త్రీయ విద్యా విధానాన్ని పక్కకు, పెట్టి మనువాద విద్యా విధానాన్ని పుస్తకాలలో చేర్చడం అన్యాయమని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాలుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిటిఎఫ్ సంగం ఉపాధ్యా యులు ప్రజా సంఘాల నాయకుల మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. ఈ ఆహ్వాన సంఘానికి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తినిబద్ధత సామాజిక బాధ్యత



కామన్ స్కూల్ విధానం లక్ష్యంగా పని చేయాలన్నారు. వచ్చే మహాసభలలో అనేక అంశాలు చర్చించడం జరుగుతుందన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం శాస్త్రీయ విద్యా విధానాన్ని పక్కకు పెట్టి మనువాద విద్యా విధానాన్ని పుస్తకాలలో చేర్చడం అన్యాయమని వారు ఆరోపించారు. ప్రజా సంఘాలు ప్రశ్నించే గొంతులపై దేశద్రోహ కేసులు పెట్టడం వేధించడం ఈ ప్రభుత్వాలకు పొరపాటుగా మారిందన్నారు. ప్రభుత్వాలు నిర్బంధ పాలన విరమించుకోకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదిత్య శ్రీనివాస్ రెడ్డి హుస్సేన్ కిష్టప్ప కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్వాల్ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్ట్ టెస్టులు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాజేంద్రనగర్ లోని టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహించినట్లు కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంజి వెంకట్ రాములు కౌన్సిలర్ 38, టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎం. చంద్రశేఖర్ గౌడ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో, అసోసియేషన్ సహాయ కార్యదర్శి రవి కుమార్ , వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ , బాలకృష్ణ , ఆనంద్ సాగర్,నాగరాజు సీనియర్ క్రీడాకారులు మౌర్య, ఆంజనేయులు, శ్రీకాంత్, కృష్ణ గారు,అందులో ఇట్టి బెల్ట్ ఎగ్జామ్స్ లో విద్యార్థులు పాలొగొన్ని కిక్స్ హ్యాండ్ మూమెంట్స్ స్పరింగ్ సెల్ఫ్ డిఫెన్స్ మొదలగు విభాగాల లో గెలుపొంది బెల్ట్ లు సాధించారు . 1.రాంచరణ్ (బ్లూ బెల్ట్) 2. సాయి ఓంకార్ (గ్రీన్ బెల్ట్) 3. విశ్వ (గ్రీన్ బెల్ట్) 4. భవిష్య (గ్రీన్ బెల్ట్) 5. సాహితి (గ్రీన్ బెల్ట్) 6. కావ్య (గ్రీన్ బెల్ట్) 7. నవీన్ (యెల్లో బెల్ట్) 8. పవన్ కుమార్ (యెల్లో బెల్ట్) 9. హర్షిత్ (యెల్లో బెల్ట్) సాధించిన వారిలో ఉన్నారు.



తాగునీటి సమస్య తీర్చాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా.

పెద్దమందడి: మండల పరిధిలోని చిన్నమందడి గ్రామంలో గత వారం రోజుల నుండి త్రాగునీటి ఎద్దడి తీవ్రంకావడంతో ఆదివారం చిన్నమందడి గ్రామ మహిళలు పెద్దమందడి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు కాలిబిందేలతో ధర్నా నిర్వహించారు. గ్రామంలోని త్రాగునీటి ఎద్దడి ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని మహిళలు చిన్నమందడి నుండి ట్రాక్టర్ల ద్వారా పెద్దమందడి మండల కేంద్రానికి చేరుకొని మహిళలు ధర్నా నిర్వహించారు. పెద్దమందడి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్ కు ఎంపీడీవో అఫ్జల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే త్రాగునీటి సమస్య తీర్చాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ కురుమూర్తి. వాకిటి రవి ,నాయకులు సురేష్, రమేష్, కృష్ణ, రఘువీర్ రెడ్డి, మల్లేష్, మధు, బాలకృష్ణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫామ్ కుట్టిస్తే బట్ట సంచి ఉచితం


వనపర్తి : తమ దగ్గర స్కూల్ విద్యార్థులకు యూనిఫాం కుట్టించిన వారికి ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్టసంచిని ఫ్రీగా అందజేస్తున్నట్లు ప్రేమ్ టైలర్ ప్రొప్రైటర్ నానమోని మన్యం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 12వ తేదీ నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు తమ తల్లిదండ్రులు యూనిఫాం లను కుట్టిస్తున్నారు.టైలర్ మన్యం తన దగ్గర విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టించే తల్లిదండ్రులందరికీ ప్లాస్టిక్ నిషేధించాలని దాని వాడకం వల్ల నష్టం ఎంతో జరుగుతోందని అవగాహన కల్పిస్తూ ఉచితంగా బట్ట సంచులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బట్ట సంచులనే వాడాలంటూ ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేత తన సొంత ఖర్చులతో స్వయంగా ముద్రించిన, కుట్టించిన బట్ట సంచులను విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఆన్లైన్ బందుతో పడకేసిన కంప్యూటర్లు

- కుప్పలు కుప్పలుగా కుల ధ్రువీకరణ పత్రాలు ఆదాయపత్రాలు.
- మీసేవ .రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు.
- మా సమస్యలు పరిష్కారం కావా వినియోగదారుల ఆవేదన

నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులవృత్తిదారులకు లక్ష రూపాయలు ప్రకటించడంతో ఈనెల ఆరవ తేదీ నుండి కుల ఆదాయ ధ్రువపత్రాల కోసం రెవిన్యూ అటు మీసేవ కార్యాలయాల్లో గుంపులు గుంపులుగా బారులు తీరి సర్టిఫికెట్ల కోసం అష్ట కష్టాలు పడుతుంటే రెవెన్యూ అధికారులు సర్వర్ బిజీ అని చేతులెత్తేశారు.దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థుల సైతం కులఆదాయం సర్టిఫికెట్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. సర్వర్ బిజీ ఉండటంతో



రెవెన్యూ కార్యాలయంలో కంప్యూటర్ కార్యాలయం మూసేశారు. మీ సేవలో సర్వర్ బిజీ ఉండటంతో మేము ఏమి చేయలేమన చేతులెత్తేశారు. ప్రభుత్వం కులవృత్తి దారులకు ఈనెల 20వ తేదీ చివరి తేదీ కావటం కావటంతో



వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు పాఠశాలలో హాస్టల్లో కుల ఆదాయం సర్టిఫికెట్ తేవాలని చెప్పటంతో మీసేవ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ లబ్ధిదారులు తిరుగుతూనే ఉన్నారు .

ప్రభుత్వం కులవృత్తిదారులకు కుల ఆదాయం పై చదువులకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు కుల ఆదాయం ఒకేసారి కావటంతో రాష్ట్రమంతటా సర్వర్ బిజీ ఉండటంతో కంప్యూటర్లు పనిచేయడం లేదని దానికి మాకు సహకరించాలని అధికారులు కోరారు.

సర్వర్ బిజీ ఉంది.



సర్వర్ బిజీ కావడంతో కంప్యూటర్ సెక్షన్ ఆపరేటర్లు ఏకంగా లబ్దిదారుల బాధలు పడలేక ఫోన్లు స్విచ్ ఆఫ్ పెట్టుకొని డోర్లు మూసేసుకున్నారు. సర్వర్ బిజీ ఉండటంతో తాము ఏమి చేయలేము అనే కంప్యూటర్ ఆపరేటర్లు చేతులెత్తేసి తలుపులు మూసేసుకున్నారు.

కాశరెడ్డి దేవేందర్ ఉప తహసీల్దార్ బాలానగర్

రైతుల రుణమాఫీ వెంటనే ప్రకటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ - వీపనగండ్ల

రైతుల రుణమాఫీ వెంటనే ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. విపనగండ్ల కేంద్రంలోని నరసింహ భవనంలో ఎం కృష్ణయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి డబ్బులు వెంటనే ఖాతాలలో జమ చేయాలని అన్నారు. రైతాంగం తిరిగి నాట్లు పోసుకునే సీజన్ వచ్చినప్పటికీ పెట్టుబడి లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే పెండింగ్ బిల్లులు డబ్బులు వేయాలని అన్నారు. రైతుల రుణమాఫీ చేయకపోగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ నడ్డి విరుస్తున్నారన్నారు. బ్యాంకులో బలవంతంగా రైతుల ద్వారా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని అన్నారు. రైతుల రుణమాఫీ చేయాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, గృహలక్ష్మి స్కీం, ఎంబీసీలకు లక్ష రూపాయలు, గొర్ల కాపరులకు గొర్రెలు అర్హులైన వారందరికీ ఇవ్వాలని జిల్లావ్యాప్తంగా ఈనెల 22న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ధరణిలో ఉన్న లోపాలను సవరించి రైతుల భూములకు పట్టాలు పంపిణీ చేయాలని పెండింగ్లో ఉన్న భూములను సర్వేలు నిర్వహించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా భూమి పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ంండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్ బాషా, మురళి, సర్పంచ్ ఆరు మౌలాలి, మండల నాయకులు ఈశ్వర్, ఆశన్న, శాంతమ్మ, నిరంజన్, బాల గౌడ్ ,రాముల,నాగరాజ్,వెంకటేశ్వర్లు గౌడ్, రామకృష్ణ, నవీన్ తదితరులు ఉన్నారు.

జెఈఈ మెయిన్స్ లో రాణించిన ఆణిముత్యాలు

నవతెలంగాణ -పెద్దమందడి.

పెద్దమందడి మండల గిరిజన గురుకుల విద్యాలయం నుండి ఇద్దరు విద్యార్థులు జెఈఈ మెయిన్స్ లో జాతీయ స్థాయిలో మంచి ర్యాంక్స్ సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కే.తిరుపతయ్య ఆదివారం తెలిపారు. పెద్దమందడి మండల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు ఏ.పవన్ నాయక్ ర్యాంక్ 141, ఎం.సంతోష్ నాయక్ 511 జాతీయ స్థాయిలో ర్యాంక్స్ సాధించారు. మారుమూల తాండాలో నివసిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి పాస్ అయి పెద్దమందడి గురుకుల కళాశాలలో ఇంటర్లో ప్రవేశించి చక్కని ప్రతిభ కనబరుస్తూ నేడు ఐఐటీలో సీట్లు సాధించడం గర్వకారణంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య హర్షం వ్యక్తం చేశారు.వైస్ ప్రిన్సిపల్ జ్యోతి , పిడి ఆంజనేయులు, మరియు అధ్యాపక, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారం

మహబూబ్ నగర్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తొమ్మిదేళ్లకే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్ల పూర్తికాకుండానే ఉత్సవాలు నిర్వహించడం ప్రపంచంలో ఎక్కడాలేదన్నారు. ఇంటికో ఉద్యోగమంటూ ప్రజలను మోసం చేసినట్లు ఆరోపించారు. రాష్ట్ర విభజనకు ముందు 36వేల ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు ఉంటే, వాటిని ఇప్పటివరకు భర్తీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందని మంత్రి కేటీఆర్ అంటున్నారని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో గెలుస్తున్నదని అన్నారు. ఈనెల 25 లోపు కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కమిటీలను నియామకం చేస్తామని తెలిపారు. 29న హైదరాబాద్లో జరిగే రాష్ట్ర ముఖ్యనాయకులు సమావేశంలో నియామకపత్రాలు అందజేస్తామని తెలిపారు. డీసీసీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్షతోనే మంత్రులైన విషయాన్ని మరిచిపోకూడదని హితువుపలికారు. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టుల వల్లే జిల్లారో నీళ్లు పారుతున్నట్లు తెలిపారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు లింగంనాయక్, నాయకులు సిరాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.

మండల, తాండ కమిటీలు వెయ్యాలి

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీలో ఆదివాసీ నాయకులందరూ మండలా తండాలలో విస్తృతంగా పర్యటించి కమిటీలు వేసి పార్టీ నిర్మాణం చేయాలని ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కార్యకర్తలను దిశ నిర్దేశకం చేశారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆదివాసి నాయకులు ప్రతి మండలానికి, ప్రతి తండాకు, ప్రతి గూడెం కు పర్యటించి మండల కమిటీ, తాండ కమిటీ లు వేసుకోవాలని ఈనెల చివరినాటికి కమిటీల ఎన్నిక పూర్తి చేయాలని తెలిపారు. తాండలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని బిఆర్ఎస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం తప్ప తండాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు, తండా గ్రామపంచాయతీలు నిధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయని జిఎంఆర్ ఆవేదన వ్యక్తం చేశారు, తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క తండాలో కూడా ప్రభుత్వ పాఠశాల నిర్మించిన పాపాన పోలేదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లింగం నాయక్, మాజీ మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి. అనిత, ఎస్టీ సెల్ జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల ఉన్నందున జూన్ 19వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే ఫిర్యాదు దారులు గమనించాలని, సోమవారం తమ ఫిర్యాదులతో కలెక్టరేట్ కు రావద్దని ఆయన తెలిపారు.

కరెంట్ షాక్ తో యువకుడు మృతి

పెబ్బేరు : కరెంట్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన పెబ్బేరు మండలం సుగుర్ గ్రామంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్సై జగదీశ్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన భాను ప్రకాష్ 24 సంవత్సరాలు సొంత ఇంట్లో కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు పూర్తికావడంతో కాంపౌండ్ వాల్ కు వాటర్ పడుతుండగా కరెంట్ షాక్ కు గురయ్యారు. మోటర్ నుండి ఎక్స్టెన్షన్ బాక్స్ ద్వారా కనెక్షన్ తీసుకొని కాంపౌండ్ వాల్ కు నీటిని పట్టాడు. ఈ క్రమంలో ఎక్స్టెన్షన్ బాక్స్ ప్లగ్ దగ్గర నీరు పడడంతో దాన్ని గమనించలేదు. నీరు పట్టడం పూర్తయ్యాక ప్లగ్గు తీస్తుండగా షాక్ గురై అక్కడికక్కడే చనిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. అతన్ని పెబ్బేరు వనపర్తి ఆసుపత్రికి తరలించిన అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పినట్లు ఎస్ఐ తెలిపారు. భాను ప్రకాష్ తండ్రి బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా మంచినీళ్ల పండగ



నవ తెలంగాణ కొత్తకోట

జన జీవనానికి మూలాధారమైన గాలి, నీరు స్వచ్ఛమైనవిగా అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కృషి చేశారని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్నాథ్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన మంచినీళ్ల పండుగ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ మిషన్ భగీరథ జల శుద్ధి కేంద్రం వద్ద నిర్వహించిన మంచి నీళ్ళ పండగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధ్యక్షత వహించగా జడ్పి చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ మానవాళికి గాలి నీరు జీవనాధారం అన్నారు. ఇలాంటి జీవనాధారం కలిగిన గాలి నీరు పరిశుభ్రంగా అందించడానికి ముఖ్యమంత్రి తెలంగాణకు హరితహారం మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలి పరిశుద్ధమైన మంచినీరు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు మంచినీళ్ల కొరకు ప్రతిరోజు ఇబ్బందులు ఉండేవని నేడు ప్రతి ఇంటికి సిద్ధమైన మంచినీరు నల్ల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ మంచినీళ్ల సమస్య ఎక్కడైనా ఉందా అని తెలుసుకోవడానికి అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామాలలో పర్యవేక్షిస్తుంటానని చెప్పారు. మిషన్ భగీరథ సమస్యలు పరిష్కరించడానికి గ్రామానికి ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తుంటారని అవసరమైతే గ్రామపంచాయతీ నిధులు వాడుకోవచ్చని తెలియజేశారు. వనపర్తి జిల్లాకు మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన తాగునీరు అందించడంలో మిషన్ భగీరథ అధికారులు సిబ్బంది ముఖ్యంగా సూపర్డెంట్ ఇంజనీర్ జగన్ మోహన్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ఇంట్లో నీళ్ళు రావు అనే పరిస్థితి నుండి ఇంటింటికి మిషన్ భగీరథ తాగు నీరు వస్తుంది అనడానికి సంతోషిస్తున్నానని అన్నారు. వనపర్తి జిల్లాకు సమీప భవిష్యత్తులో శంకర సముద్రం, రంగ సముద్రం, జూరాల ఎండి ఎంతటి కరువు వచ్చిన తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా ముందుచూపుతో కృష్ణా నది ఎల్లూరు రిజర్వాయర్ నుండి వనపర్తికి తాగునీరు తీసుకువస్తున్నట్లు తెలియజేశారు. బోగ్గుపల్లి తాండా వద్ద 75 యం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణంలో ఉందన్నారు.2690 కిలో మీటర్ల గ్రిడ్ లైన్ 1757 కి.మీ ఇంట్రా పైప్ లైన్ ద్వారా జిల్లాకు తాగు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. తాగునీటిని వృధా చేయవద్దని సూచించారు. అంతకుముందు మిషన్ భగీరథ ఎస్. ఇ. జగన్ మోహన్ మిషన్ భగీరథ ప్రగతి నివేదికను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, కొత్తకోట మున్సిపల్ ఛైర్ పర్సన్ సుఖేసిని , పెబ్బేరు మున్సిపల్ ఛైర్మన్ కరుణశ్రీ, ఆత్మకూర్ మున్సిపల్ చైర్మన్ గాయత్రి, చిన్నం బావి జడ్పీటిసి శివరంజని,మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సింగిల్ విండో డైరెక్టర్ లు, మిషన్ భగీరథ అధికారులు, పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరు, అమరచింత మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శతాబ్ద ఉత్సవాలు సందర్భంగా ఆదివారం ఆత్మకూరు మండలం పరిధిలోని మేటపల్లి గ్రామంలో మంచినీటి పండుగను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామాల్లోని నీళ్ల ట్యాంక్ దగ్గర మంచి నీటి పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆంజనేయులు, ఎంపిటిఓ వెంకటేశ్వర్లు ,జెడ్పిటిసి శివరంజని, గ్రామ పంచాయతీ కార్యదర్శి, శిరీష, గ్రామ రెవెన్యూ నాయ కులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు మిషన్ భగీరథ ఏఈ ,సులోచన, ఆయా గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి టీచర్లు ,ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - వనపర్తి

ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపాలని, పట్టాలు లేని నిరు పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పీర్లగుట్ట,చెంచు వాడ,బుడగ జంగాల కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 15 లక్షలు ఇవ్వాలని, తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఇల్లు లేని పేదలంతా వ్యక్తిగత ధరకాస్తులతో జూన్ 23న శుక్రవారం ఉదయం 10 గంటలకు వనపర్తి అంబేద్కర్ చౌక్ కు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ సభ్యులు సాయిలీల, బీసన్న, గోపాలకృష్ణ నాయకులు మురళి,అనంద్, కృష్ణయ్య, జగదీష్, నడివన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పెద్దమందడి : పెద్దమందడి మండల పరిధిలోని బలిజపల్లి బిజంగమయ్యపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 1999-2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆనాటి స్నేహ భావాన్ని ఒకరినొకరు జ్ఞాపకాలు చేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యా యులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి.సుధాకర్ రెడ్డి.మద్దిలేటి. రాములు. కర్ణ శ్రీ. మజిన్ జాన్ పాల్గొన్నారు వారితో పాటు ఆనాటి విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

పెద్దమందడి : పెద్దమందడి మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో కోచింగ్ తీసుకొని గురుకులాలకు ఎంపికైన ఆరుగురు విద్యార్థులను ఆదివారం విశ్రాంత ఉద్యోగులు సన్మానించారు. విద్యార్థులకు కోచింగ్ ఇచ్చి పరీక్షకు సన్నాధం చేసిన కొమ్ము శివకుమార్ ను శాలువ పూల మాలతో సన్మానించారు.కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బత్తుల చెన్నకేశవులు,సురేందర్, ఆంజనేయులు, సర్పంచ్ వెంకటస్వామి, సాయిబాబా, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వార్డు మెంబర్ కురుమూర్తి, కొమ్ము నరసింహ, రాజ్ కుమార్ కొమ్ము బ్రహ్మం, సింగిరెడ్డి ఆంజనేయులు, అంబేద్కర్ యూత్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం చేసి ఆయురారోగ్యాన్ని పెంపొందించుకోవాలి : కలెక్టర్



కొత్తకోట : ప్రతి నిత్యం కనీస వ్యాయామం చేసి ఆయురారోగ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. జూన్ 21 వ తేదిన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తకోట ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యులు సుమారు 70 మంది కొత్తకోట నుండి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, వనపర్తి వరకు 17 %ఖీ% వాకింగ్ చేస్తూ రావటంతో పట్టణ శివారులో జిల్లా పరిషత్ చైర్మన్ కే.లోక్ నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ తదితరులు అడ్డం వెళ్లి స్వాగతం పలికారు. శివారు నుండి ఐ.డి. ఒ.సి వరకు మార్నింగ్ వాక్ చేస్తూ చేరుకున్నారు. అనంతరం యోగా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ సమక్షంలో ఆరోగ్య యోగ ఆసనాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయాన్నే కాలి నడక అనంతరం కొంత వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఉదయాన్నే కాలి నడక, తగిన వ్యాయామం జీవితంలో భాగం కావాలని తెలియజేశారు. కొత్తకోట నుండి వనపర్తి వరకు నడుచుకుంటూ వచ్చి యోగ గొప్పతనాన్ని ఈ రకముగా వివరించడం చాలా మంచి పరిణామని వనపర్తి పట్టణంలో సైతం ఒక యోగా వాకింగ్ క్లబ్ ఏర్పటు చేసి పట్టణ ప్రజలను యోగా, వాకింగ్ వైపు ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్ , డాక్టర్ మురళీధర్, సత్తార్, శంకర్ గౌడ్ మొదలైన వారితో పాటు ఆరోగ్య వాకింగ్ క్లబ్ అధ్యక్షులు శేకర్ గౌడ్, సభ్యులు రవీందర్ రెడ్డి, రామకృష్ణ, బాలకృష్ణ, మెగా రెడ్డి, ఆంజనేయులు , రాములు యాదవ్, నవీన్, ఎల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించండి: టీఎస్ యూటిఎఫ్

వనపర్తి : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పాఠశాలలో స్కావెంజర్ కొరత ఉందని, ఊడ్చేనాదుడు కరువయ్యారని, మన ఊరు.. మనబడి పాఠశాలకు మంజూరైన నిధులు కన్స్ట్రక్షన్ కి నోచుకోలేదని నేటికీ చాలామంది కాంట్రాక్టర్లు పనులు కట్టడానికి ముందుకు రావడంలేదని అన్నారు. ఉపాధ్యాయుల వివిధ రకాల బిల్లులు ఈకుబేరులో పేరుకు పోయాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ సకాలంలో అందజేయాలని కోరారు. ఉపాధ్యా యులకు ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్ట దానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించాలని లేనిపక్షంలో ఉపాధ్యాయ సంఘాలతో పోరాటాలకు సిద్ధం కావలసి వస్తోందని హెచ్చరించారు. గత కార్యకలాపాల నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య ప్రవేశ పెట్టారు.అనంతరం సెక్టోరియల్ అధికారిగా ఎంపికైన కే. శేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.కే.జ్యోతి, హనుమంతు, లక్ష్మణ్ నాయక్,గా.వెంకటేష్ మురళి, రామన్ గౌడు ,అరుణ,నాయకులు వెంకటస్వామి, బక్కన్న, బాలీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కానాయపల్లి తరలిన ఆర్డబ్ల్యూఎస్ బృందం

వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల భాగంగా మండల కేంద్రం నుంచి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సిబ్బంది బృందం ఆదివారం రోజు కాలాయపల్లి నీటి శుద్ధీకరణ కేంద్రానికి తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూసిఐ ఆర్ డబ్ల్యు ఎస్, ఏఈ ఉదయ్ కుమార్ మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శానాయిపల్లి గొర్రెల వ్యాపారి మృతి

నవతెలంగాణ -రేవల్లి

మండలం శానాయిపల్లి గ్రామంలో, కత్తె బీరయ్య అనే వ్యక్తి (శనివారం) రాత్రి తన కుటుంబంతో భోజనం చేసి అందరూ నిద్రిస్తున్న అర్ధరాత్రి సమయంలో, తన ఉంటున్న ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఉన్నాడు, అది చూసిన తల్లి, ఉదయం 3 గంటలకి లేచి చూడగా కొడుకు మరణించి ఉన్నాడని ఇంటి పక్కన ఉన్న స్థానికులకు తెల్పడంతో, స్థానికులు రేవల్లి ఎస్సై శివకుమార్ కి తెలిపారు. ఎస్ఐ శివకుమార్ కథన ప్రకారం కత్తె బీరయ్య గతంలో కూలి పనులు చేసే వారు అని, తన భార్య పది సంవత్సరాల కిందట మరణించడంతో తండ్రి బీరయ్య తన పిల్లల్ని భవిష్యత్తు కోసం, గత ఆరు నెలల నుంచి గొర్రెల వ్యాపారం చేసేవాడని తెలిపారు. ఇందులో బాగా నష్టం రావడంతో, అప్పుల బాధవల్ల మనస్థాపానికి గురై, ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఉరేసుకొని చనిపోయాడని తెలిపారు. ఈయనకి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తామన్నారు.

మున్సిపల్ అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా

- కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరిన మున్సిపల్ చైర్ పర్సన్
- కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు వింటే నవ్వొస్తుంది
- మచ్చలేని నాయకుడు మా ఎమ్మెల్యే ఆలన్న
- మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని



నవ తెలంగాణ కొత్తకోట

మున్సిపల్ అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం మీరు సిద్ధంగా ఉన్నారా టైం మీరు చెప్పిన సరే లేకపోతే మేమే చెప్తాం వస్తారా అంటూ మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్ ఘాటుగా సవాల్ విసిరారు. ఆదివారం కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్ కౌన్సిలర్లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ శనివారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మున్సిపల్ అభివృద్ధిపై చేసిన ఆరోపణలు చుస్తే నవ్వొస్తుందని అన్నారు. నువ్వంటే కొత్తకోట వాసివి కావు కాబట్టి నీకు అభివృద్ధి ఎక్కడ జరిగిందో ఏడ చేశారో నీకు తెలియకపోవచ్చు కానీ ని పక్కన ఉన్నవారికి రోజు చూస్తూనే ఉన్నారు కదా అని ప్రశ్నించారు. కొత్తకోట మున్సిపాలిటీ లో ఏ వార్డుకైనా వెళ్దాం మేము చేసిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్టు చూపిస్తాం వస్తారా మా వెంట అని ఘాటుగా స్పందించారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మచ్చలేని నాయకుడని అలాంటి వ్యక్తిని పట్టుకొని నోటికొచ్చినట్టు మాట్లాడితే కబర్దార్ అని హెచ్చరించారు.ఒక్కొక్క అభివృద్ధిని చూపడానికి వివరించడానికి మున్సిపల్ కమిషనర్, సూపర్ వైజర్, చైర్ పర్సన్ అందుబాటులో ఉన్నారని తెలిపారు. మేము చేసిన అభివృద్ధి పనులపై ఒక కరపత్రిక విడుదల చేశాం .అది మీకు కావాలంటే పోస్టులో పంపిస్తా అది తీసుకొని రండి చర్చకు అని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, సంధ్య రవీందర్ రెడ్డి, ఖజమైనోద్దీన్, తిరుపతయ్య, రాములు, కో ఆప్షన్ సుజాత, మిషేక్ పాల్గొన్నారు

జూలై 2 రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ పోటీలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ డెస్క్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూలై 2 రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించనున్నట్టు రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ కాంపిటీషన్ కొల్లాపూర్ ఇంచార్జి అశోక్ గౌడ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. .హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలోని యువకులను ప్రోత్సహించడం కోసం "రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్" నిర్వహించన్నుట్టు తెలిపారు. తెలంగాణ యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నాం. ఈ పోటీలో గెలుపొందిన వారికీ నియోజకవర్గాల వారీగా ఆకర్షణీయమైన బహుమతులను టీపీసీసీ ప్రధానం చేస్తోందన్నారు. పోటీ పరీక్షలకు సన్నదమయ్యే అభ్యర్థులకు ఈ క్విజ్ పోటీ మరింత ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ వెబ్ లింక్ తో కూడిన ఎస్ఎంఎస్ ను పొందడానికి మిస్డ్ కాల్ ఇవ్వవలసిన నెంబర్ 7661899899. రిజిస్ట్రేషన్ చివరి తేదీ జూలై 1, 2023. పరీక్షా నిర్వహణ తేది జూలై 2, 2023 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టిపిసిసి రాష్ట్ర మహిళా కార్యదర్శి కాటమోని తిరుపతమ్మ గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాము యాదవ్ గారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటమోని కృష్ణయ్య గౌడ్, జిల్లా మైనార్టీ కోఆర్డినేటర్ ఫరీద్, మండల అధ్యక్షులు బీరయ్య గారు, శాంతయ్య గారు, కృష్ణ , టౌన్ అధ్యక్షులు కాంతారావు, సీనియర్ నాయకులు జంగయ్య చారి గారు,ఎల్లారెడ్డి, శివరాజ్ యాదవ్ ,పసుపుల నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు రూ. 3 లక్షలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్లు లేని వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలని, స్థలం లేని వారికి స్థలం ఇవ్వాలని, అదేవిధంగా స్థలం ఉన్నవారికి 3లక్షలు ఇవ్వాలని ఇతర సమస్యలపై ఆదివారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి దశాబ్ది వేడుకలు జరుపుకుంటున్న ఎన్నికల వాగ్దా నాలైన డబుల్ బెడ్‌రూములు, అర్హులైనవృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, రైతు బంధు ఇతరత్రాహామీలు నెరవేరలేదన్నారు. అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్నామని, ఈ సర్వేలు నిర్వహించి రేపు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో అందజేస్తామని, ఇంకా సర్వేలో పేరు రాయించుకొని వారు ఉంటే తాసిల్దార్ కార్యాలయానికి రావాలని వారికి అక్కడ పేరు రాసి తాసిల్దారుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు రైతు సంఘం నాయకులు ఎన్ శ్రీనివాసులు, సీఐటీయూ నాయకులు దశరథం పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ -పెంట్లవెల్లి
మండల కేంద్రంలో కొండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుకుల సీట్లు సాధించిన 21మంది విద్యార్థులకు ఎంఈవో చంద్రుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయక్, గ్రామ సర్పంచ్ నల్లబోతులగోపాల్, సింగిల్ విండో చైర్మన్ విజయరామారావు, జటపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శిశంకర్ విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చంద్రుడు మాట్లాడుతూ.. కొండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం 20కి పైగా గురుకుల సీటు సాధించే దిశగా కృషి చేస్తూ గత విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాల నుంచి ఒక నవోదయ సీటు సాధించే విధంగా కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కుర్బాన్ అలీ, శ్రీరామ్, మండల ప్రధాన కార్యదర్శి రబ్బాని, పాషా, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం శివకుమార్, రుహీన బేగం, యాదగిరి, వరలక్ష్మి, రాణి, జాలుబావితాండ హెడ్మాస్టర్ రాముడు, లక్ష్మణసింగ్, గోపులాపూర్ ఉపాధ్యాయుడు నరేందర్, తోక కురుమయ్య, విజయ్‌గౌడ్, రాము పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఉప్పునుంతల: మండలంలోని రాయిచెడులో రోడ్డుప్రమాదంలో నక్కరకంటి అమృత ఆశ వర్కర్, చింతకుంట్ల అనిత మృతిచెందిన విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ టి. మోపతయ్య ఆదివారం గ్రామానికి వెళ్లి బాధితకుటుంబానికి పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. వారితోపాటు నివాళులర్పించిన ఆర్. కాశన్న, ఎత్తయ్య, దాస్, మహేందర్‌నాథ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



నవతెలంగాణ- కోడేరు
బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మండల కేంద్రానికి చెందిన ఎస్సీకాలనీ లిటిల్ సోల్జర్స్ యూత్ నుంచి 30మంది యూత్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కండువాకప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం, కొల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని, బీఆర్ఎస్ పార్టీని నమ్మి చేరిన వారికి అన్నివిధాలా అండగా ఉంటామని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దురెడ్డి రఘు వర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, మండల అధ్యక్షులు సూర్య రాజశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ- వెల్దండ
మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గుండాల గ్రామానికి వెళ్లి లక్ష్మయ్యను పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చులకు నిమిత్తం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రూ. 5 వేలు, కల్వకుర్తి యువ నాయకులు వావిళ్ల సంజీవ్ కుమార్‌యాదవ్ రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జియాగూడ యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ మైసయ్య, ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు నారాయణ నాయక్, రామ కృష్ణ, తిరుగుడు రాజు, మాజీ ఎంపీటీసీ శేఖర్ ముదిరాజ్, కేశమండ్ల కృష్ణ, పడకంటి వెంకటేష్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ అడ్వాన్స్ టెస్టులో విద్యార్థికి 29వ ర్యాంక్

నవతెలంగాణ -కందనూలు



ఐఐటీ అడ్వాన్స్ టెస్టులో నాగర్కర్నూల్ విద్యార్థి 29వ ర్యాంకు సాధించాడు. జిల్లా కేంద్రానికి చెందిన అల్లం బాల్‌సా గర్‌పద్మ జాదం పతుల కుమారుడు సంజయ్‌సాగర్ ఓబీసీ కోటాలో 29వ ర్యాంక్ ఆల్‌ఇండియా లెవెల్ జర్నల్ కోటాలో 189వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



నవ తెలంగాణ- పెద్దకొత్తపపల్లి
భక్తులకు కొంగుబంగారంగా వెలిసిన నాయనోనిపల్లి మైసమ్మ తల్లి జాతరకు ఈ ఆదివారం భక్తులు పోటెత్తారు. మండల కేంద్రంలోని నాయనోనిపల్లి శివారులో వెలిసిన నాయనోనిపల్లి మైసమ్మ దేవత జాతర ప్రతి ఆదివారం జరుగుతుంది. ఈ జాతరకు భక్తులు మన జిల్లా నుంచి కాక ఇతర జిల్లాలనుంచి అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకుంటారు. మృగశిర కార్తి వెళ్ళిపోతున్నడంతో ఈ వారం భక్తులు అధిక సంఖ్యలో మైసమ్మ దేవతలను దర్శించుకున్నారు. మైసమ్మ దేవత దాదాపుగా 90వేల భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని, హుండీ ఆదాయం లక్ష రూపాయలు వచ్చిందని ఆలయ సీఈవో రంగారావు తెలిపారు.

ఊరూర కొనసాగిన మిషన్ భగీరథ

- ముస్తాబైన వాటర్ ట్యాంకులు, రంగవల్లుల అలంకరణ



తెలకపల్లిలో..



వెల్దండలో..

నవతెలంగాణ- తెలకపల్లి
మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ మంచినీళ్ల పండుగ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామాల్లోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల వద్ద మామిడి, కొబ్బరి తోరణాలు అలంకరించారు. అదేవిధంగా వాటర్ ట్యాంకుల ముందు రంగు రంగుల (ముగ్గులు) అలరించాయి. గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామాల పురవీధుల గుండా మంచినీళ్ల పండుగ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. 2014 ముందు తర్వాత గ్రామాల్లో ఏర్పాటుచేసిన శుద్ధ మంచినీటిని జరిగిన ప్రగతిని మంచి నీళ్లకు వచ్చిన నిధుల వివరాలను ప్రజలకు వివరించారు. అనంతరం ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు వివిధ శాఖల అధికారులు, ఉప సర్పంచులు, వార్డ్‌మెంబర్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీల సిబ్బంది నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కల్వకుర్తి: మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మిషన్‌భగీరథ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మిషన్ భగీరథ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను విజయవంతంగా చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ మనోహర్, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని పెంట్లవెల్లి, మాధవ స్వామినగర్, మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోలు గోప్లాపూర్ సింగవరం, కొండూరు, తడకలవారి తండా, యాంగపల్లి తండాలో మిషన్ భగీరథ దినోత్సవం సందర్భంగా ఆయాయ గ్రామాల సర్పంచ్‌లు నీటి ట్యాంక్‌లను మామిడి తోరణాలతో అలంకరించి మంచినీళ్ల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ భారత్‌కుమార్ మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాల ను విజయవంతంగా చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రమేష్ రెడ్డి మల్లేశ్వరం, సర్పంచ్ నాగరాజు, సర్పంచ్ సువర్ణమ్మ, గోపాలపురం సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, జటప్రోలు సర్పంచ్ ఎస్కే కాజా, సింగవరం సర్పంచ్ చంద్రమ్మ, కొండూరు సర్పంచ్ గోపాల్, ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ సాయి కృష్ణ, శ్రావణ్‌కుమార్, దామోదర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలో పరిసర గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ పండుగ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీఎం రజిత మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను విజయవంతంగా చేపడుతున్నామని అన్నారు. అరుణ, సుధాకర్ రజిత, రామస్వామి, గ్రామ సంఘం అధ్యక్షురాలు కృష్ణవేణి, వీవోఏ మునిస్వామి పాల్గొన్నారు.

వెల్దండ: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వెల్దండ కేంద్రం తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం మంచినీళ్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మిషన్ భగీరథ ట్యాక్‌ల వద్ద సమావేశం నిర్వహించి ఉత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ.. మిషన్ భగీరథ తో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, వెంకటేశ్వర్ రావు, దార్ల కుమార్, రామకృష్ణ, రేవతి, అపర్ణ, పత్య నాయక్, బుజ్జి సజ్యా నాయక్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..



బిజినేపల్లిలో..

ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దే

- ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు



నవతెలంగాణ-కందనూలు
మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని గౌరీదేవిపల్లి 77 ఎం ఎల్‌డీ మిషన్ భగీరథ ప్లాంట్లు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. రాష్ట్ర సీఎం కేసీ ఆర్ ఒక విజన్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్నారన్నారు. తెలంగాణలో రానున్న రోజుల్లో డాక్టర్లకు కొదవ లేకుండా ప్రజా ఆరోగ్యం మరింత పకడ్బందీగా కొనసాగుతుందని అందుకు నిదర్శనం జిల్లాకు మెడికల్ కళాశాల ప్రారంభం కావడమేనని ఆయన అన్నారు. తెలంగాణ దశాబ్ద కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే ఎన్నో పథకాలను రూపుకల్పన చేసిందన్నారు. మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్ మాట్లాడుతూ.. గౌరీదేవిపల్లి మిషన్‌భగీరథ పంప్ హౌస్ నుంచి అచ్చంపేట నియోజకవర్గ 412 గ్రామాలకు నీటి సరఫరాను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. 8500 కిలో లీటర్ల నీటిని ప్రతిరోజూ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మిషన్‌భగీరథ ద్వారా శుద్ధి జలాలను అందించేందుకు నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాలకు తాగునీరును అందిస్తున్నామన్నారు. మంచినీళ్ల పండగ కార్యక్రమానికి రెండు నియోజకవర్గాల గ్రామ సర్పంచులు నాగర్కర్నూల్ మెడికల్ కళాశాల విద్యార్థులు హాజరై శుద్ధి నీటి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్‌సింగ్, డీఈ హేమలత, సర్పంచ్ తిరుపతయ్య, పదర జెడ్పీటీసీ రాంబాబు, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భరత్ రెడ్డి, లోక్యనాయక్, ఏఈలు, పలు గ్రామాల ప్రజలు సర్పంచ్‌లు ఇతర ప్రజా ప్రతినిధులు పాత్రికేయులు, మెడికల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



నవ తెలంగాణ -కందనూలు
జేఈఈ ఆల్ ఇండియాస్థాయిలో అచ్చంపేట నియోజకవర్గంలోని గోదల్ గ్రామానికి చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి జాతీయస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. గ్రామానికి చెందిన వావిలాల రాజేశ్వర్‌రెడ్డి, నాగలక్ష్మీభార్యభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

హైదరాబాదులో కోచింగ్ తీసుకుంటూ జేఈఈ పరీక్ష రాశాడు. ఇటీవల విడుదలైన ఫలితాలలో గోదల్ విద్యార్థి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి మొదటస్థానంలో నిలిచి గ్రామ ప్రతిష్టను జాతీయస్థాయిలో తెలిసేవిధంగా చేసిన విద్యార్థిని గ్రామస్తులు అభినందించారు.

లోతైన దుక్కులతో.. రైతులకు మేలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట
"తొలకరి వర్షాలకు ముందే రైతులు లోతైన దుక్కులు దున్నతే మేలు జరుగుతుంది. పంటపొలాల్లో దుక్కుల ద్వారా ముఖ్యంగా పురుగులు, తెగుళ్ల కలుపును నివారించొచ్చు అలాగే భూమి పొరల్లో వర్షపు నీరు వర్షపు నీరింకి పంటలు సమృద్ధిగా పండేందుకు ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ రైతులకు సూచనలు సలహాలు అందజేశారు.

దుక్కులతో ప్రయోజనాలు

వేసవి చివరలో దుక్కులు దున్నడం వల్ల గట్టిగా ఉన్న భూమి గుల్లబారుతుంది. తద్వారా వర్షాలు భూమిలోకి నీరు చొచ్చుకపోయే స్వభావం నీటిని నిలువ చేసుకునే స్వభావం పెరుగుతుంది. అలాగే భూమి చల్లబడడం ఆరిపోవడం వంటివి జరిగి విత్తుటకు అనుకూలంగా మారుతుంది. భూమిలో ఉండే పోషకాలను మొక్క గ్రహించడానికి అనుకూలంగా ఉంటుంది కలుపు పురుగుమందులు అవశేషాలు హానికరమైనవి మొక్కల్లోకి వెళ్లకుండా నిరోధిస్తుంది. గాలిలో ఉన్న నత్రజనిని వర్షపు నీటితో కలిసి భూమిలో చేరడం వల్ల భూసారం పెరుగుతుంది. కలుపులకు సంబంధించిన కోశస్తదశైన మైసిలియల్లు భూమి లోపలికి పొరల్లో ఉంటాయి. ఈ పొరలు దుక్కులతో తిరగబడి పురుగు గుడ్లు వ్యూహాలు పైకి వచ్చి సూర్య కిరణాలకు చనిపోతాయి. దీంతో పురుగుమందుల పెట్టుబడుల తగ్గించుకోవచ్చు అలాగే మొక్కలు నిమటడ్స్ భూమిలోనే ఉంటాయి. తద్వారా వేసే పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఎక్కువ వీటిని నివారించేందుకు కొన్ని దశల్లో రైతులు ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తుంది. కానీ దుక్కుల ద్వారా పనిచేసే బ్యాక్టీరియా సిలింద్రాలను నాశనం చేస్తుంది.

దుక్కులతో భూమి కోతకు గురికాదు

రైతులు భూమిలో లోతుగా దున్నినప్పుడు భూమి లోపల పొరల్లో ఉండే క్రిమి కీటకాలు బయటకు వచ్చి సూర్యకిరణాలు తగిలి చనిపోతాయి తొలకరి వర్షాలు కురిసినప్పుడు విత్తనాలు వేసేందుకు అనుకూలంగా ఉంటాయి. అందుకే తొలకరికి ముందే రెండుసార్లు దున్నుకుంటే భూమి గుల్ల బరడంతో పాటు కలుపు నివారించవచ్చు.



దుక్కులు ఏటవాలుగా దున్నాలి



రైతులు సాధారణంగా వేసవి దుక్కులను అడ్డం నిలువు సాళ్లతో దున్నుతారు. అలా కాకుండా ఎటవాలు దిక్కులను ఏటావాలుగా దున్నడం మంచిది. అదేవిధంగా కాలానుగునంగా పంటలను పండిస్తే రైతులు అధిక దిగుబడి పొందుతారు.

– మండల వ్యవసాయ అధికారి, కమల్ కుమార్

పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత



నవతెలంగాణ -కందనూలు
నిరుపేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మల్కాపూర్‌లో ప్రజా సమస్యలపై ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే కుటుంబంలో ఎక్కువ మంది చిన్న చిన్న ఇండ్లలో ఉంటున్నారని పెళ్లయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో కొన్ని గ్రామాల్లో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్లస్థలాల పంపిణీ జీవోను రద్దుచేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తిచేశారు. జిల్లాలో ప్రభుత్వం కొన్ని గ్రామాల్లో ఇండ్ల పట్టాలిచ్చి మళ్లీ తీసుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వందలఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉన్నదని ఆ భూములలో పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి ద్వారా అర్హులైన వారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాటవేదిక నాయకులు అశోక్, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలి

- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



పేదల నుంచి వేలకు వేలు ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని, ప్రైవేట్ పాఠశాలలో విద్యా దోపిడీని అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. విద్యపేరుతో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు వేలకు వేలు ఫీజులను వసూలు చేస్తూ విద్యని వ్యాపారంగా అమ్ముకుంటూ సామాన్య కుటుంబాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందన్నారు. రోజుకో కొత్త పేరుతో పాఠశాలల ఏర్పాటు చేస్తూ టెక్నో, డిజిటల్, అంటూ వివిధ పేర్లతో, పేదలను ప్రైవేట్ పాఠశాలల వైపు తిప్పుకుంటూ, లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్న పాఠశాలలను గుర్తించి వారి గుర్తింపురద్దుచేసి, యజమానులపై చట్టరీత్యా విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమెల్సీ కసిరెడ్డికి రైతుల సన్మానం..



నవ తెలంగాణ -వెల్దండ
వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామపంచాయతీ పరిధిలో డీ 82 కేఎల్ఐ కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు నష్ట పరిహారం ఇప్పించడం కృషిచేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి రైతు కృతజ్ఞతలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. రైతులందరు రుణపడి ఉంటారని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు గ్రామ రైతులు భూ నష్ట పరిహారం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం

నవతెలంగాణ - వంగూరు



మండలంలోని అన్నారంలో మురుగునీటి కాలువలు తీయకపోవడంతో ఆ కాలనీ వాసులకు దుర్వాసన రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ కాలనీవాసులు ఆరోపించారు. ఆ గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వపాఠశాల ఆవరణంలో మనఊరు- మనబడి పనులు నిర్లక్ష్యంగా ఉండటమే కాకుండా ఎక్కడికక్కడ పెద్ద గోతులుతీసి ఉండడంతో ప్రమాదభరితంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మనఊరు- మనబడి పనులు వేగవంతం చేసి విద్యార్థులకు సరియైన విద్యను అందించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

నవ తెలంగాణ -కందనూలు
నాగర్ కర్నూలు జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ చెరువు ఒడ్డున ఒక గుర్తు తెలియని కుళ్లిపోయిన మహిళ మృతదేహం లభించిందని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మృత దేహం ఎడమ చేతికి రెండు నీలంరంగు మట్టి గాజులు ఉన్నాయి. అదేవిధంగా గోధుమ రంగులో పంజాబీడ్రెస్ కలదు. వయస్సు 20సంవత్సరాలు పైబడి ఉన్నది. మున్సిపాలిటీ సిబ్బంది ఇచ్చిన పిర్యాదు మేరకుకేసు నమోదుచేసి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మార్చురీ గదికి తరలించినట్లు తెలిపారు. పోలీసు వారి విచారణలో ఎలాంటి ఆధారాలు లభించలేదు.

విద్యార్థినికి సత్కారం హర్షణీయం

నవతెలంగాణ -కృష్ణ
కృష్ణ మండలానికి చెందిన విద్యార్థినికి సత్కరించడం హర్షణీయమని తల్లిదండ్రులు, గ్రామప్రజలు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కుల సంపాదించిన కృష్ణ మండలానికి చెందిన మహదేవ్, సర్పంచ్ రాధామహదేవ్ కూతురు భవాని బైపీసీలో 980మార్కులు సాధించి తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని గుర్తించి ఈ సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలో తెలంగాణ బీసీ మహాసభ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టెన్త్, ఇంటర్లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థి, విద్యార్థినులకు ప్రతిభ పురస్కార కార్యక్రమానికి ఆహ్వానించి బీసీ నాయకులు ప్రశంస పత్ర అందించి సత్కరించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి సత్కరించడం సంతోషకరమని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షించారు.



అహ్లాదకరంగా.. చాగదోణ పాఠశాల





గట్టు : మన ఊరు –మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులతో చాగదోణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల రూపురేఖలు మారాయి. ఒకప్పుడు అక్షరాస్యతలో వెనుకబడిన గట్టు మండలంలోని చాగదోణ ప్రభుత్వ పాఠశాల ప్రస్తుతం ఆదర్శంగా నిలుస్తోంది. అక్షరాస్యతలో వెనుకబడిన ఈ ప్రాంతాన్ని ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో ఎంపీపీ విజయ్ కుమార్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. విశాలమైన పాఠశాల భవనం , అధునాతనమైన తరగతి గదులు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, గ్రీన్ చాక్ బోర్డులు, ప్రతి విద్యార్థి సౌకర్యవంతంగా కూర్చోడానికి డ్యూయల్ డెస్క్ బెంచీలు కిచెన్ షెడ్, అత్యాధునికమైన వసతులతో కూడిన డైనింగ్ హాల్ నిర్మాణం ,హ్యాండ్ వాష్ , పరిశుభ్రమైన తాగు నీరు, టాయిలెట్స్ రూమ్స్, సైకిల్ స్టాండు, స్టేజి నిర్మాణం పచ్చని పరిసరాలు , పాత్ వే ల నిర్మాణం, ప్రహరీ ఎత్తు పెంచడం, అంగన్వాడీలో ప్లే స్కూల్ పరికరాల ఏర్పాట్లు చేశారు. అక్షరాస్యతలో వెనుకబడిన ప్రాంతంలో అభివృద్ధికి దూరదృష్టితో పది మందికి ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశంతో మండలంలోని 17 పాఠశాలలను పర్యవేక్షిస్తూ తన గ్రామంలోని పాఠశాలను అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రోత్సాహంతో ఎంపీపీ విజయ్ కుమార్ స్ఫూర్తి, పట్టుదలతో చాగదోన పాఠశాలను ఇంత అభివృద్ధి చేసినందుకు మండల ప్రజలు యువ కులు విద్యావంతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

నారాయణపేట టౌన్ : కొత్తగా ఏర్పాటైయిన నారాయణపేట జిల్లాలో ఐడీఓసీ కార్యాలయం ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సమీ కృత జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు జిల్లాకు ఒక సమీకృత కలెక్టర్ కార్యాల యాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని 33 జిల్లాలలో సమీకృత కలెక్టర్ కార్యాలయం నిర్మించి అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే దగ్గర పనిచేసేలా చర్యలు తీసుకు న్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్ అండ్ బీ డీఈ రాములు, తాహసీల్దార్ దానయ్య తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

• నారాయణపేట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి

నారాయణపేటటౌన్ :తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం అని బీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహారాష్ట్ర లోని పూణే సన్సిస్ వరల్డ్‌లో నారాయణపేట నియోజకవర్గ గిరిజన ప్రజల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్‌రెడ్డి, మహారాష్ట్ర బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ హరిబౌ రాథోడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరైన గిరిజన సోదరులు సభ వేదిక వద్దకు డప్పు వాయిద్యాల మధ్యన, బంజారా నృత్యం చేస్తూ పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పుణె లోని సేవాలాల్ దేవాలయాలలో పూజలు నిర్వహించి గణేష్ మందిరంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి సభా వేదిక వద్దకు చేరుకొని సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి నివాళులర్పించారు. భవానీ మాత చిత్ర పటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పాలించిన కాంగ్రెస్, టీడీపీ పార్టీల వల్లే తెలంగాణ ప్రజలు ఇక్కడికి వలస వచ్చారనీ, ఊరి నుంచి ప్రజలను వేరు చేసిన పాపం ముమ్మాటికీ వారికే దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నుంచి కొత్తగా వలసలు లేవనీ, పైగా తెలంగాణ లో లభిస్తున్న 24 గంటల ఉపాధి, ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు నేడు దేశంలోని వివిధ ప్రాంతాల వాసులు తిరిగి తెలంగాణకు వలసలు వస్తున్నారని అన్నారు.రెండు, మూడు దశాబ్దాల కిందట వలస వచ్చి పుణె లో స్థిర పడిన వారిని కలుద్దామని ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలతో వలసలు లేవని అన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు వ్యవసాయ రంగాలకు పెద్దఎత్తున నిధులు వెచ్చించడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకుగా చూశారే తప్పా ఏనాడూ బంజారా బాగోగులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అప్నా గావ్ అప్నారాజ్ అంటూ 75 సంవత్సరాలుగా బంజారాలు డిమాండ్ చేస్తున్నా బంజారాలను పరిపాలనకు దూరం చేశారనీ, కానీ రాష్ట్ర వ్యాప్తంగా 3146 తండాలను సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలుగా చేశారనీ, ఒక్క నారాయణపేట నియోజకవర్గం లోనే 26 తండాలు గ్రామ పంచాయితీలు గా ఏర్పాటు చేసి బంజారాలకే స్వయం పాలన అందించడం జరిగింది అన్నారు. దేశంలో ఎవరు చేయని విధంగా తండాలను సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీ లు చేశారనీ అన్నారు. బంజారా సోదరుల దశాబ్దాల కలను సీఎం కేసీఆర్ నిజం చేశారనీ అన్నారు. గత ప్రభుత్వాలు తండాల్లో సాగునీళ్లు, కరెంట్ ఇవ్వలేదని, నారాయణపేట నియోజకవర్గంలో తండాలను అభివృద్ధి చేసిన నివేదిక మీకు అందించినట్లు వివరించారు. నారాయణ పేట నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో తండాల్లో రోడ్ల అభివృద్ధి కి ఖర్చు చేయడం జరిగింది అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో తాగే నీళ్లు తండాల్లో బంజారాలు తాగుతున్నారన్నారు. ఇవాళ తెలంగాణ కు ఇతర రాష్ట్రాల నుంచి లక్షల మంది వలస వస్తున్నారనీ, గతంలో మన రాష్ట్రం నుంచి వెళ్లే వారనీ పేర్కొన్నారు. గత 40 సంవత్సరాలలో ఏ ఒక్కరూ వచ్చి ప్రజల బాగోగులను తెల్సుకొలేదన్నారు. నేడు తండాలను అభివృద్ధి చేశాం.. కాబట్టే మీ దగ్గరికి వచ్చి ధైర్యంగా కలవగలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట నియోజకవర్గ వీఆర్ఎస్ నాయకులు వీ.రవి కుమార్, వేపూరి రాములు, మురళీధర్ రెడ్డి, ఎ.శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య యాదవ్, రాజవర్ధన్ రెడ్డి, మహేష్, బుల్లెట్ రాజు, సిద్దు చౌహాన్, రమేష్ నాయక్, మాధవ రెడ్డి, ప్రసాద్ బాబు, లక్ష్మా రెడ్డి, నాగిరెడ్డి, శ్రీను నాయక్, చక్రి నాయక్, హరినాయక్, ఫుల్ సింగ్, వాసూ నాయక్, గేమ్యా నాయక్, శంకర్ పవార్, హెూబ్యా నాయక్, హన్యా నాయక్, పూర్వ నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకట్ నాయక్, రాజారాం నాయక్‌లు పాల్గొన్నారు.



విత్తనాలు మొలకెత్తలేదని..
రైతన్నల వినూత్న నిరసన



ఊట్కూర్ : నారాయణపేట జిల్లా రైతులు పత్తి విత్తనాలు నాటితే కొన్ని మొలకెత్తి .. మరికొన్ని మొలకెత్తలేదని.. జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో పలువురు రైతులు కేసీఆర్ చిత్రపటాన్ని చూయిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ మాట్లాడుతూ.. రోహిణీ కార్తెలో పత్తి విత్తనాలు నాటితే దిగుబడి బాగా వస్తుందనే నమ్మకంతో వార కురియకపోయినప్పటికీ 20శాతం మంది రైతులు పత్తి విత్తనాలు విత్తారన్నారి పేర్కొన్నారు. వాన కొంచెం కురియడంతో కొన్ని పత్తి మొలకలు మొలిచాయి.. ఎక్కువ మొత్తంలో మొలవ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాన కురియకపోవడంతో మొలిచిన కొన్ని మొలకలు సైతం ఎండకు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిరుగు కార్తిలో పెట్టిన పత్తి విత్తనాలు అసలే మొలవలేదన్నారు. ఇప్పటికీ జిల్లాలో 80శాతం మంది రైతులు పత్తి విత్తనాలు విత్తినట్లు తెలిపారు. ఎకరాకు రూ.10,000 పెట్టుబడి పెట్టినట్లు వివరించారు.వర్షం కురియకపోవడంతో విత్తనాలు పూర్తిస్థాయిలో మొలకెత్తక ఎకరాకు పదివేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంటలు ఎండిపో వడానికి టీఆర్ఎస్ ప్రభుత్వమే నని పేర్కొన్నారు. 2014 లో గవర్నర్ జారీ చేసిన జీవో 69 అమలు చేసి నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టింటే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదని అన్నారు. వెంటనే జీవో 69 అమలు చేసి నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్తి, విత్తనాలు నాటి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10,000 నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు తాయప్ప, బడేసాబ్, చిన్న రాజు, వెంకటేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి : ఏఐపీకేఎస్



నారాయణపేట టౌన్ : ఖరీఫ్ సీజన్‌లో రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కృష్ణ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ భగత్ సింగ్ నగర్ లోని సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు భగవంతు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కృష్ణ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఖరీఫ్ సాగు1.5 కోట్ల ఎకరాల్లో సాగు జరుగుతున్నదని అన్నారు. ఇందులో ప్రధానంగా పత్తి 75 లక్షల ఎకరాలు, వరి 60 లక్షల ఎకరాలు వుంటుందని పేర్కొన్నారు. ఇందుకు పత్తి విత్తనాలు 1.5 కోట్ల పాకెట్లు అవసరమని, మిగతా విత్తనాలు18.5 లక్షల క్వింటాలు అవసర మవు తాయని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని తెలిపారు. ఇప్పటికే విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు ప్రగల్భాలు పలుకుతున్నదని,ఇవి అన్నీ ప్రభుత్వ సబ్సిడీతో అందించేవి కావని, ప్రైవేట్ కంపెనీలు అధిక ధరలకు అందిచేవే తప్పా మరొకటి కాదన్నారు. రైతుల గురించి ఎంతో గొప్పలు చెప్పే కేసీఆర్ ప్రభుత్వం 2019 లోనే సాగు సబ్సిడీలు ఎత్తివేసిందని, పచ్చి రొట్ట విత్తనాలను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రుణాలివ్వని పరిస్థితుల్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సబ్సిడీతో అందించని పరిస్థితుల్లో దళారులు వ్యాపారులే గ్రామాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు అంటగట్టడమే గాక వడ్డీలతో సహా పంటలు వారికే అప్పగించే ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలకు సంబంధించిన 15శాతం నుం చి 20 శాతం వరకు, రీసైక్లింగ్ చేసిన నకిలీ విత్తనాలే సరఫరా అవుతున్నాయని, అధికారిక అంచనా. కానీ ఆ లెక్కకు మించే నకిలీ వ్యాపారం జరుగుతున్నదని చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు మాయ మాటలు మాని ఖరీఫ్‌లో రైతుల సమస్యలు పరిష్కరి ంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీ.యాదగిరి ప్రధాన కార్యదర్శి, చెన్నారెడ్డి ఉపాధ్యక్షులు,కొండ నర్సిం హులు ఉపాధ్యక్షులు, కృష్ణ ఉపాధ్యక్షులు , బీ. నారా యణ సహాయ కార్యదర్శి ఏ.రాములు , సహా య కార్యదర్శి, మల్లేష్ కోశాధికారిలతో పాటు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు..

ఖరీఫ్ సీజన్లో కౌలు రైతులతో సహా రైతాంగానికి అవసరమైన వడ్డీలేని రుణాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పరికరాలు ఉచితంగా సకాలంలో అందించాలి. కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి రుణ సౌకర్యం, సబ్సిడీలు ఒక హక్కుగా ప్రభుత్వం గుర్తించాలి. రాష్ట్రంలో రుణ మాఫీని ఒకేసారి చేయాలి. వడ్డీలేని కొత్త రుణాలివ్వాలి. పంటలన్నిటికీ కనీస మద్దతు ధరలు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన నిర్ణయించి, ప్రభుత్వం కొనుగోలు చేయాలి. సమగ్ర పంటల భీమా పంటలన్నిటికీ వర్తింపు చేయాలి. నష్టం ఎంత జరిగినా రైతుకు ఆ చెల్లించాలి. ఇప్పుడున్న ఆటంకమైన నిబంధనలు మార్చాలి.నకిలీ విత్తన వ్యాపారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి.పోడు సాగుదార్లందరికి హక్కులు కల్పించి, రైతు బంధు ఇవ్వాలి. రబీ సీజన్లో నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు, వరి, ఇతర పంటలకు, పండ్ల తోటలకు ఎకరాకు రూ. 50 వేల నష్టపరిహారం ఇవ్వాలి. వ్యవసాయ మార్కెట్లలో సమస్యలు పరిష్కరించాలి.

ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

• కలెక్టర్ కోయ శ్రీహర్ష



నారాయణపేటటౌన్/ఊట్కూర్ : రెండో విడుత ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంతో పాటు ఊట్కూర్‌లో ఇంటింటికీ వెళ్లి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18ఏళ్ల నిండిన వారి వివరాలు ఫార్మ్ 6 లో కొత్త ఓటరు నమోదు చేయాలని మార్పులు ఏమైనా ఉన్నచో ఫార్మ్ 8 లో .. చనిపోయిన వారు ఉంటే ఫారం –7లో ధృవీకరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ధృవీకరణ పత్రం లేనిచో ఇంట్లో ఉన్న వారితో ధృవీకరించుకోవాలన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఇంటింటి సర్వేను పరిశీలించి 147,150,151 పోలింగ్ స్టేషన్‌ల పరిదిలోని బీఎల్‌ఓ చేస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రెండో విడత ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఒక్కఇంట్లో 6 గురు కంటే ఎక్కువ ఉన్న ఓటర్ల ఇంటింటి సర్వే స్వయంగా కలెక్టర్ పరిశీ లించారు. బీఎల్‌ఓలు చేస్తున్న ఇంటింటి సర్వేను చూసి అభినందించారు. ఫార్మ్ 6,7, 8 ల ద్వారా సేకరించిన ఓటరు వివరాలను బీఎల్‌ఓ యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. తాహసీల్దార్ కార్యాలయంలో అప్లోడ్ చేసిన వాటిని వెబ్ సైట్‌లో పరిశీలించారు. ఫార్మ్ 7, 8 ను వెంటనే యప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ నెల 21 వరకు ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అలాగే ఉట్కుర్ లోని పోలింగ్ స్టేషన్ 31, 33,34,35,36 లను పరిశీలించారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయంలో అప్లోడ్ చేసిన వాటిని వెబ్ సైట్‌లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ దానయ్య, రాఘవేందర్‌రెడ్డి, ఉట్కూర్ తాహసీల్దార్ తిరుపతయ్య, ఆర్ఐ రెడ్డి బీఎల్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంచినీళ్ల పండుగ



గట్టు : మండల కేంద్రంలో తెలంగాణ మంచినీళ్ల పండుగను పల్లె ప్రకృతి వనం ట్యాంకు, సంత బజార్ ట్యాంక్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సర్పంచ్ ధనలక్ష్మికృష్ణమూర్తి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. మిషన్ భగీరథతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ నల్ల ఇచ్చిన ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం అన్నారు. 100 శాతం ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అన్ని పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్పటళ్ళ, ప్రతి ఆఫీసుకు నల్ల కనెక్షన్ ఇచ్చినటువంటి ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. నీటిరి అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వారికి ప్రత్యేకంగా గట్టు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కో ఆప్షన్ సభ్యులు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి జగనాథన్‌రావు , మిషన్ భగీరథ అధికారి కృష్ణయ్య, ఉప సర్పంచ్ సుజాత, టీ నాగరాజు , మోనయ్య , అంగన్వాడీ టీచర్ పల్లవి , దేవన్న , గోపాల్ , మిషన్ భగీరథ సప్లై మ్యాన్ మద్దలబండ నాగరాజ్ , మాల నాగరాజ్ , సల్కపురం బుడ్డన్న , ఆశా వర్కర్లు, కస్తూర్బా, గురుకుల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని ఓబ్లాపూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి మంచినీళ్ల పండుగ తాగునీటి విజయాలపై సభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ప్రతిజ్ఞ చేయి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



12రకాల నిత్యావసర సరుకులు అందించాలి

• నేడు సివిల్ సప్లయ్ జిల్లా కార్యాలయం ముట్టడి • పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే. కాశీనాథ్



నారాయణపేట టౌన్ : ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షతన నారాయణపేట పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో భగత్ సింగ్ భవన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే. కాశీనాథ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర వస్తువులు,10 కిలోల సన్న బియ్యం పంపిణీ చేయాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులు కొనలేని స్థితికి చేరాయని, ప్రభుత్వాలు రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఐదు కేజీల చొప్పున మొత్తం10 కిలోల సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. పీవైఎల్– పీఓడబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో జూన్ 19న (సోమవారం) పౌర సరఫరాల శాఖ జిల్లా కార్యాలయాల ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో చేపట్టనున్న జిల్లా సివిల్ సప్లయ్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. గత పాలకులు చౌక ధరలకు రేషన్ షా పులలో నిత్యావసర సరుకులు పేదలకు అందించగా, నేటి పాలకులు వాటిని రద్దుచేసి ధరలు విపరీతంగా పెంచేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో కూడా రూ.500 కే గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు అందాల్సిన కంట్రోల్ బియ్యం దళారుల పాలవుతున్నాయన్నారు. నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తే పేదలే వాడుకుంటారు అని అన్నారు. అన్నం కూడా సరిగా తయారు కాని ముక్కిన బియ్యాన్ని అధికారులు సప్లై చేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 19 లక్షల రేషన్ కార్డులు రద్దు చేసిందన్నారు.15 లక్షల రేషన్ కార్డు దరఖాస్తులు రాగా కేవలం నూతనంగా మూడు లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నది వాపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉండగా, దాదాపు 20 లక్షల మంది అప్లై చేసుకుని ఉన్నారని, వెంటనే కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేయని వారికి నూతనంగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు, జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, బాలు, జిల్లా నాయకులు అంజి, ఇస్మాయిల్, రవి, మల్లేష్ , రాము ,హను మంతు తదితరులు పాల్గొన్నారు.

40రోజులకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నారాయణపేటటౌన్ : కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 40వరోజుకు చేరాయి. ఈ దీక్షలను సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి బీ.రాము, బీజేపీ రాష్ట్ర నాయకులు కెంచే శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, సీపీఎం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప కోటకొండ మండల సాధన సమితి కో కన్వీనర్లు చెన్నప్ప యాదవ్, ప్రభంజన్ రావు, క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డీ. కృష్ణయ్య, సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా గ్రామ కార్యదర్శి ఎదిరింటి నరసింహ, చెన్నప్ప, ఎస్ఎఫ్ఐ ఓయూ నాయకులు మల్లేష్. ప్రభాకర్ ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించి మాట్లాడారు. అన్ని అర్హతలు కలిగిన కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోటకొండ మండలం సాధన కోసం కోటకొండ జెడ్పీహెచ్ఎస్ 1996–1997 పదో తరగతి పూర్వ విద్యార్థులు గోకులం వెంకటేష్ టీన్యూస్, సాయప్ప,బీ. కాశప్ప పాటశాల ఉపాధ్యాయులు, బాల్ రాజ్ అభంగాపూర్ ఉపసర్పంచ్ ఎం.కాశప్ప,ఎడ్ల మహేందర్, భీంషేన్ రావు, కోల్కొంది బాలప్ప, బాలకిస్టప్ప, శివరాజ్ తిర్మలాపూర్, వడ్ల శేఖర్, బండమీది బాల్ రామ్ సీఐటీయూ నాయకులు దీక్షలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. మండల సాధన సమితికి ఉద్యమ నిధి రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఈ రిలే దీక్షలు ఆదివారానికి 40వ రోజుకు చేరుకున్నాయి. మండలం సాధించే వరకు రేలే దీక్షలు కొనసగుతాయని వక్తలు పిలుపునిచ్చారు. జూన్ 28 నాటికి దీక్షలు 50 రోజుకు చేరుకున్న సందర్భంగా కోటకొండలో గొప్ప భోహిరంగ సభ, వంట వార్పు ఉంటుందని పేర్కొన్నారు. ఆ రోజు కోటకొండ గ్రామ వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి స్పందించాలని కోరారు. ప్రభుత్వం కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలన్నారు. ఎమ్మెల్యే స్పందించక పోతే కోటకొండ గ్రామ బీఆర్ఎస్ నాయకులు స్పందించాలని, లేకపోతె బీఆర్ఎస్ నాయకులు కోటకొండ చుట్టు15 గ్రామాల ప్రజలకు అన్యాయం చేసిన వారిగా మిగిలిపోతారని పేర్కొన్నారు.

